ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 17-12-2025 సంపుటి : 1 సంచిక :180 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రవీంద్ర భారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

- 7.2 అడుగుల బాలు కాంస్య విగ్రహాన్ని తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించారు
- విగ్రహావిష్కరణలో భాగంగా రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి
- పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నాం: వెంకయ్యనాయుడు
- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్నేహశీలి, మృదుస్వభావి అని, ఇవాళ పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నాం
- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించారు..తెలుగు పాటకు ఘంటసాల, ఎస్పీ బాలు పట్టం కట్టారు
- సినీ చరిత్రలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరు చిరస్థాయిగా ఉంటుంది
- ఎస్పీ గళం.. సంగీత దర్శకుడు ఏది కోరుకుంటుందో అది ఇచ్చే అక్షయపాత్ర...
- బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటు మన తెలుగు ప్రజలందరికీ గౌరవం అని భావిస్తున్నా...
- ఎస్పీబీ గాయకుడే కాదు సంగీత దర్శకుడు, నటుడు. పలు భాషల్లో 40 వేలకుపైగా పాటలు పాడారు

2లో



హైదరాబాద్: రవీంద్రభారతి ప్రాంగణంలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్‌బాబు, భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. 7.2 అడుగుల బాలు కాంస్య విగ్రహాన్ని తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించారు. విగ్రహావిష్కరణలో భాగంగా రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలసుబ్రహ్మణ్యంకు ఇష్టమైన 20 పాటలతో ఇవాళ సాయంత్రం 50 మందితో సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నాం: వెంకయ్యనాయుడు**
ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్నేహశీలి, మృదుస్వభావి అని, ఇవాళ పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



### విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**పవన్ తరఫున కంప్యూటర్లను అందజేసిన అధికారులు**

చిలకలూరిపేట: విద్యార్థులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు. పవన్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు, పుస్తకాలను అందజేశారు. ఈ నెల 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలకు కంప్యూటర్లు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇస్తానని పవన్ మాట ఇచ్చారు. పది రోజుల్లోనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. దీనిపై విద్యార్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

..2వ పేజీలో

### తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు
## విస్తృత ఏర్పాట్లు

**: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**



తిరుమల: గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని తితిదే ఛైర్మన్

# పెరిగిన జీతాలు చేతికొచ్చేది...
# ఎప్పుడు?



8వ వేతన సంఘం సిఫార్సులు, ముఖ్యంగా 'ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్' కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల టేక్-హోమ్ జీతం పెంపును నిర్ణయిస్తుంది. ఈ ఫ్యాక్టర్ 1.86 నుండి 2.57 వరకు ఉండవచ్చని అంచనా. రిటైర్డ్ జస్టిస్ రంజనా దేశాయ్ నేతృత్వంలోని కమిషన్ 2027 ఏప్రిల్ నాటికి నివేదికను సమర్పించనుంది.

2లో

**అసలు కొత్త జీతం ఎలా నిర్ణయిస్తారు..?**



- ఈ ఫ్యాక్టర్ 1.86 నుండి 2.57 వరకు ఉండవచ్చని అంచనా
- రిటైర్డ్ జస్టిస్ రంజనా దేశాయ్ నేతృత్వంలోని కమిషన్
- 2027 ఏప్రిల్ నాటికి నివేదికను సమర్పించనుంది
- కేంద్ర ప్రభుత్వం కింద పనిచేస్తున్న 50 లక్షలకు పైగా ఉద్యోగులు..
- దాదాపు 70 లక్షల మంది పెన్షనర్లు ఒకే విషయంపై దృష్టి సారించారు
- ఈ మొత్తం గణనను నిర్ణయించే ఏకైక అంశం "ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్"
- మీ జీతం పెంపు కోసం గణితం ఎలా పని చేస్తుందో అర్థం చేసుకుందాం

కేంద్ర ప్రభుత్వం కింద పనిచేస్తున్న 50 లక్షలకు పైగా ఉద్యోగులు, దాదాపు 70 లక్షల మంది పెన్షనర్లు ప్రస్తుతం ఒకే విషయంపై దృష్టి సారించారు. 8వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయబడిన తర్వాత వారి టేక్-హోమ్ జీతాలు ఎంత పెరుగుతాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ఈ మొత్తం గణనను నిర్ణయించే ఏకైక అంశం "ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్". ఈ కమిషన్ ఏం చేస్తుందో? మీ జీతం పెంపు కోసం గణితం ఎలా పని చేస్తుందో అర్థం చేసుకుందాం. ముందుగా మీ జీతం పెరుగుదలకు ప్రాథమిక ఆధారాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. సాంకేతికంగా దీనిని "ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ " అంటారు. సరళంగా చెప్పాలంటే ఇది మీ కొత్త జీతాన్ని నిర్ణయించడానికి మీ ప్రస్తుత ప్రాథమిక జీతం లేదా పెన్షన్‌ను గుణించడానికి ఉపయోగించే ఫార్ములా. కమిషన్ తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పిస్తుంది, ఆ తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత ఈ అంశం ఖరారు చేయబడుతుంది. 8వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ అంశం 1.86 నుండి 2.57 వరకు ఉండవచ్చని మీడియా నివేదికలు, విశ్లేషకులు భావిస్తున్నారు. మీ జీతం స్వల్పంగా పెరుగుతుందా లేదా గణనీయమైన పెరుగుదలను పొందుతుందా అని నిర్ణయించే సంఖ్య ఇది. రిటైర్డ్ జస్టిస్ రంజనా దేశాయ్ నేతృత్వంలోని ఈ కమిషన్ శ్రద్ధగా పనిచేస్తోంది. జీతాలు పెంచడమే కాకుండా, ప్రాథమిక నిర్మాణం, అలవెన్సులు, పెన్షన్లు, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలను సమీక్షించడం దీని ఆదేశం. ప్రభుత్వం అక్టోబర్ 28న కమిషన్ నిబంధనలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం.. కమిషన్ తన వివరణాత్మక నివేదికను సమర్పించడానికి దాదాపు 18 నెలల సమయం ఇచ్చారు. అంటే నివేదిక ఏప్రిల్ 2027 నాటికి ప్రభుత్వానికి చేరుతుంది. నివేదిక అందిన తర్వాత, ప్రభుత్వం సాధారణంగా అమలు కోసం

# ఏపీ ప్రజలకు అదిరే...
# గుడ్‌న్యూస్..!!

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సూర్యఘర్ యోజన పథకంపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా వర్తింపచేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇక బీసీలకు రాయితీ అందిస్తామని తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సూర్యఘర్ యోజన పథకంపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన**

- ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా వర్తింపచేయనుంది..
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి..ఇక బీసీలకు రాయితీ అందిస్తాం
- సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలంటే కేంద్రం భారీగా రాయితీ ఇస్తోంది
- మీ ఇంటికి అవసరయ్యే విద్యుత్‌ను మీరు దీని ద్వారా ఉత్పత్తి చేసుకోవచ్చు
- ఈ పథకం అమల్లో ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది
- తాజాగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక ప్రకటన
- కేంద్ర ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్




ఇంటిపై సౌర విద్యుత్ తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ యోజన పథకాన్ని గతంలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కూడా సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలంటే కేంద్రం భారీగా రాయితీ ఇస్తోంది. అంతేకాకుండా బ్యాంకుల నుంచి లోన్లు కూడా ఇప్పిస్తుంది. మీ ఇంటికి అవసరయ్యే విద్యుత్‌ను మీరు దీని ద్వారా ఉత్పత్తి చేసుకోవచ్చు. అయితే ఈ పథకం అమల్లో ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాజాగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక ప్రకటన చేశారు. దళితులు,గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. **ఎస్సీ, ఎస్టీలకు ఉచితం...** ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనుండగా.. బీసీలకు పెద్ద మొత్తంలో రాయితీ కల్పించనున్నారు. ఇందు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయాన్ని సందర్శించి కూడా దరఖాస్తు పెట్టుకోవచ్చని సూచించారు. కేంద్ర ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా కోటిమందికి ఈ పథకం వర్తింపచేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. **రాయితీ ఎలా..?...** ఈ పథకం ద్వారా మీ ఇంటిపై సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని అనుకుంటే కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుంది. ఉదాహరణకు మీరు 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలంటే రూ.1.50 లక్షలు ఖర్చు అవుతుందని అనుకుంటే.. అందులో రాయితీ ద్వారా

..2వ పేజీలో


## ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు
# అండగా నిలుస్తోంది

### రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!!
### వారికి రూ.లక్ష.. పూర్తి వివరాలు ఇవే..

- రైతులు పెట్టుబడి భరోసా పొంది, అప్పుల ఊబి నుండి బయటపడతారు
- ఇది రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది
- రుణం ఎంత ఇస్తారు..? మళ్లీ ఎప్పుడు తిరిగి చెల్లించాలి..?

2లో

ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు అండగా నిలుస్తోంది. వడ్డీ వ్యాపారుల బారి నుండి రక్షించేందుకు అర్హులైన కౌలు రైతులకు పీఏసీఎస్‌ల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందించనుంది. ఈ పథకం ద్వారా రైతులు పెట్టుబడి భరోసా పొంది, అప్పుల ఊబి నుండి బయటపడతారు. ఇది రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది. రుణం ఎంత ఇస్తారు..? మళ్లీ ఎప్పుడు తిరిగి చెల్లించాలి..? అనే వివరాలు తెలుసుకుందాం..



# అరె.. అప్పుడే వచ్చిన మామిడి పండ్లు...

**వేసవిలో మాత్రమే కనిపించే మామిడిపండ్లు ఇప్పుడు చలికాలంలోనూ నోరూరిస్తున్నాయి. అనంతపురం జిల్లా కదిరి నుంచి ఆఫ్ సీజన్ మామిడిపండ్లను ఒంగోలుకు తీసుకొచ్చి రహదారుల పక్కన విక్రయిస్తున్నారు. చలిలో మామిడిపండ్లు కనిపించడంతో ప్రయాణికులు ఆశ్చర్యంతో కొనుగోలు చేస్తున్నారు.**



వేసవి వచ్చిందంటే చాలు మామిడి పండ్ల సీజన్ మొదలైనట్టే.. పేరుకో రకం మామిడిపండ్లు మార్కెట్లో నోరూరిస్తుంటాయి. వేసవిలో మామిడిపండు తిననివారు ఉండరంటే అతిశయోక్తి కాదు.. ఇక వానాకాలం, చలికాలంలో అయితే మామిడిపండ్లకు సాధారణంగా శెలవు ప్రకటించాల్సిందే అంటారు.. అయితే కొన్ని రకాల మామిడి అన్ని సీజన్లలో పండుతుంది. అంతెందుకు ఏడాది పొడవునా పునాస రకం మామిడి పండ్లు లభ్యమవుతూనే ఉంటాయి.. అలాంటి రకానికి చెందిన మామిడి పండ్లు డిసెంబర్ నెలలో చలి కాలంలో కూడా లభ్యమవుతున్నాయి... వాస్తవానికి మార్చి, ఏప్రియల్ నెలల్లో మండుటెండల్లో పండే బంగినపల్లి, ఉలవపాడు మామిడి వంటి రకాలను మించి చలికాలంలో కూడా కనిపించే మామిడి పండ్లు ఇప్పుడు నోరూరిస్తున్నాయి. అనంతపురం జిల్లా కదిరి నుంచి ఆఫ్ సీజన్ మామిడి పండ్లను దిగుమతి చేసుకున్న కొంతమంది వ్యాపారులు వీటిని ఒంగోలులో విక్రయిస్తున్నారు.. ఒంగోలు – రహదారిపై పేర్నమిట్ల, సంతనూతలపాడు, చీమకుర్తి ప్రాంతాల్లో రోడ్డు సైడ్ పెట్టుకుని విక్రయి స్తున్నారు. రహదారిపై వాహనాల్లో వెళ్లే ప్రయాణీకులు వీటిని చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు.. మండు టెండల్లో కనిపించే మామిడిపండ్లు ఎముకలు కొరికేచలిలో కూడా లభించడం ఏంటని ఆశక్తిగా కొనుగోలు చేస్తున్నారు.

## పెరిగిన జీతాలు చేతికొచ్చేది ఎప్పుడు?

**(మొదటిపేజి తరువాయి)** రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి ఆరు నెలలు పడుతుంది. ఈ కాలక్రమం ఆధారంగా, కొత్త జీతం, పెన్షన్ వ్యవస్థ 2027 చివరి నాటికి లేదా 2028 ప్రారంభంలో అమలులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రభుత్వం తేదీ, నిధులను నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడు అతి ముఖ్యమైన విషయానికి వస్తే.. అంబిట్ క్యాపిటల్ నివేదికలోని డేటాను పరిశీలిస్తే పరిస్థితి చాలా స్పష్టంగా తెలుస్తుంది. ప్రభుత్వం ఫిట్‌మెంట్ కారకాన్ని 1.83గా నిర్ణయిస్తే, ప్రస్తుత కనీస ప్రాథమిక జీతం రూ.18,000 నుండి దాదాపు రూ.32,940కి పెరుగుతుంది. ఈ కారకాన్ని 2.46కి పెంచితే, అదే ప్రాథమిక జీతం రూ.44,280కి చేరుకోవచ్చు. ఉద్యోగుల జీతం (బేసిక్, డిఎతో సహా) మొత్తం 14 శాతం నుండి 54 శాతం వరకు పెరుగుతుందని అంచనా. అయితే 54 శాతం వంటి భారీ పెరుగుదల అంచనాలను తగ్గించుకోవాలని నిపుణులు భావిస్తున్నారు, ఎందుకంటే ఇది ప్రభుత్వ ఖజానాపై గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపుతుంది.

## ఏపీ ప్రజలకు అదిరే గుడ్‌న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** మీకు రూ.70 వేలు అందుతాయి. ఇక మిగతా సొమ్ము మీరు పెట్టుకుని ఏర్పాటు చేసుకోవాలి. pmsuryaghar.gov.in వెబ్ సైట్‌లోకి వెళ్లి అప్లికేషన్ పెట్టుకుంటే అధికారులు మీకు అనుమతి మంజూరు చేస్తారు. ఆ తర్వాత కొత్త మీటర్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా మీరు ఉచితంగా కరెంట్ సౌకర్యం పొందవచ్చు.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు
# విస్తృత ఏర్పాట్లు

**: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**

**తిరుమల:** గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి



జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో తితిదే స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు
# అండగా నిలుస్తోంది

రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!!

వారికి రూ.లక్ష.. పూర్తి వివరాలు ఇవే..


రైతులు పెట్టుబడి భరోసా పొంది, అప్పుల ఊబి నుండి బయటపడతారు

ఇది రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది

రుణం ఎంత ఇస్తారు..? మళ్లీ ఎప్పుడు తిరిగి చెల్లించాలి..?

ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు అండగా నిలుస్తోంది. వడ్డీ వ్యాపారుల బారి నుండి రక్షించేందుకు అర్హులైన కౌలు రైతులకు పీఏసీఎస్‌ల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందించనుంది. ఈ పథకం ద్వారా రైతులు పెట్టుబడి భరోసా పొంది, అప్పుల ఊబి నుండి బయటపడతారు. ఇది రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది. రుణం ఎంత ఇస్తారు..? మళ్లీ ఎప్పుడు తిరిగి చెల్లించాలి..? అనే వివరాలు తెలుసుకుందాం..

ఆంధ్రప్రదేశ్‌లో పంటలు సాగు చేసే కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేయాల్సిన దుస్థితిని గుర్తించిన రాష్ట్ర



ప్రభుత్వం వారికి అండగా నిలవాలని నిర్ణయించింది. వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యం అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు అధికారికంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ చొరవ ద్వారా కౌలు రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేసి వారి సాగుకు పెట్టుబడి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

**తక్కువ వడ్డీకి పీఏసీఎస్‌ల ద్వారా రుణాలు...** ఈ రుణ సహాయ పథకాన్ని అమలు చేయడానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను కీలక సంస్థలుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడం వల్ల వారు ప్రైవేటు అప్పుల భారం నుంచి విముక్తి పొందగలరు. ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయి.

**అర్హతలు – ముఖ్య నిబంధనలు...** రూ.లక్ష వరకు రుణం పొందడానికి కౌలు రైతులు తప్పనిసరిగా కొన్ని నిబంధనలు పాటించాలి. లబ్ధిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. అలాగే వారు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలనే నిబంధన ఉంది. అయితే అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు ఈ రుణానికి అర్హులు కారు. సొంత ఇల్లు ఉన్నవారికి ఈ రుణ మంజూరులో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. రుణం పొందిన తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు అసలు, వడ్డీని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# రవీంద్ర భారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

**(మొదటిపేజి తరువాయి)** అన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించారని చెప్పారు. " తెలుగు పాటకు ఘంటసాల, ఎస్పీ బాలు పట్టం కట్టారు. సినీ చరిత్రలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఎస్పీ గళం.. సంగీత దర్శకుడు ఏది కోరుకుంటుందో అది ఇచ్చే అక్షయపాత్ర. గళంలో వైవిధ్యం చూపడం ఎస్పీ బాలు ప్రత్యేకత. ఆయన తెలుగు ఉచ్చారణ వింటుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ఆయన హాస్యం, సమయస్ఫూర్తి అందర్నీ అలరించేది. 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా వందలమంది గాయకులను పరిచయం చేశారు" అని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు.



**ఘంటసాల తర్వాత బాలు: బండారు దత్తాత్రేయ...** "బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటు మన తెలుగు ప్రజలందరికీ గౌరవం అని భావిస్తున్నా. ఎస్పీబీ గాయకుడే కాదు సంగీత దర్శకుడు, నటుడు. పలు భాషల్లో 40 వేలకుపైగా పాటలు పాడారు. ఘంటసాల తర్వాత అంతటి పేరు తెచ్చుకున్నారు. 'శంకరాభరణం'లో ఆయన పాటిన 'శంకరా' పాట నా మనసుకు హత్తుకుంది. 'పుణ్యభూమి నా దేశం' దేశభక్తిని చాటింది. 'అదిగో అల్లదిగో శ్రీహరివాసము' గీతం వింటే సాక్షాత్తూ వేంకటేశ్వరుడిని చూసినట్లే ఉంటుంది. టీవీ కార్యక్రమం 'పాడుతా తీయగా' ద్వారా ఎంతోమంది గాయనీగాయకులను పరిచయం చేశారు" అని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రశంసించారు.

# ఏపీ ప్రజలకు న్యూ ఇయర్ గిఫ్ట్..!!

## అందుబాటులోకి మరో వందే భారత్ రైలు..

**ఏపీలోని కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు శుభవార్త. నర్సాపురం వరకు వందే భారత్ రైలు వచ్చేసింది. విజయవాడ వరకు ఉన్న వందే భారత్ సర్వీసును నర్సాపురం వరకు పొడిగించారు. దీంతో గుడివాడ, భీమవరం, నర్సాపురం ప్రాంతాల ప్రజలకు వందే భారత్ రైలు అందుబాటులో ఉండనుంది.**

ఏపీ ప్రజలకు రైల్వేశాఖ మరో గుడ్‌న్యూస్ అందించింది. నరసాపురం %-% చెన్నై సెంట్రల్ మధ్య వందేభారత్ రైలును అందుబాటులోకి తెచ్చింది. సోమవారం నర్సాపురం



రైల్వేస్టేషన్‌లో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పచ్చజెండా ఊపి ఈ ట్రైన్‌నుప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సాపురం టౌన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో పాలకొల్లు టీడీపీ ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. నర్సాపురం, భీమవరం , గుడివాడ ప్రాంతాల ప్రజలకు ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఎంతో ఉపయోగపడనుంది. దీంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నర్సాపురం వరకు పొడిగింపు...** గతంలో ఈ వందే భారత్ రైలు విజయవాడ-చెన్నై మధ్య రాకపోకలు సాగించేది. కానీ నర్సాపురం వరకు పొడిగిస్తే బాగుంటుందని స్థానిక ప్రజల నుంచి వినతుల వచ్చాయి. కేంద్ర సహాయ మత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ దృష్టికి అధికారులు తీసుకెళ్లడంతో ఆయన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడారు. దీంతో రైల్వేశాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నర్సాపురం వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను పొడిగించాలని రైల్వేశాఖ అధికారులు నిర్ణయించారు. ఎప్పుడో ఈ నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడు ప్రారంభిస్తారనే దానిపై క్లారిటీ రాకపోవడంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇటీవల దీనికి సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన రైల్వేశాఖ నేటి నుంచి అందుబాటులోకి తెచ్చింది.

**ట్రైన్ ఎక్కడెక్కడ ఆగుతుందంటే..?...** ఈ ట్రైన్(నెంబర్ 20678/20677) నర్సాపూర్‌లో మధ్యాహ్నం 14.50 గంటలకు బయల్దేరి భీమవరం టౌన్‌కు 15.19, గుడివాడకు 16.04కు, విజయవాడకు 16.50కు చేరుకుంటుంది. ఇక తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా 23.45 గంటలకు చెన్నైకు చేరుకుంటుంది. ఇక తిరుగు ప్రయాణంలో చెన్నై నుంచి ఉదయం 5.30 గంటలకు బయల్దేరి విజయవాడకు 11.45కు చేరుకుంటుంది. ఆ తర్వాత నర్సాపూర్‌కు 14.10కు చేరుకుంటుంది. కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు దీని వల్ల ప్రయోజనం పొందనున్నారు.

## రూ.20 లక్షల వరకు...
# కేంద్ర ప్రభుత్వం నుంచి లోన్..

**ఒకే ఒక్కక్లిక్‌తోనే.. ఎవరైనా పొందొచ్చు**

**కొత్తగా వ్యాపారం పెట్టాలనుకుంటున్నారా..? కానీ మీ దగ్గర సరిపోయేంత డబ్బులు లేవా..? అయితే మీకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు వ్యాపారానికి అవసరమయ్యే నిధులు రుణం రూపంలో పొందే అవకాశముంది. వీటికి ఎలాంటి వడ్డీ ఉండదు.**

నిరుద్యోగులు లేదా కొత్తగా ఎవరైనా వ్యాపారం స్టార్ట్ చేయాలనుకునేవారికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తోంది. వ్యాపారం ప్రారంభించాలనుకుంటే లక్షల్లో ఖర్చు



అవుతుంది. బిజినెస్ ఐడియా ఉన్నా స్టార్ట్ చేయడానికి ఆర్థిక స్తోమత సరిపోదు. దీంతో కొంతమంది వ్యక్తుల నుంచి అప్పు తెచ్చి వ్యాపారం ప్రారంభిస్తూ ఉంటారు. ఇక మరికొంతమంది బ్యాంకుల నుంచి బిజినెస్ లోన్ వంటికి తీసుకుంటారు. వ్యాపారం చేయాలనుకునే ఔత్సాహికులకు కేంద్ర ప్రభుత్వం నిధుల ఇబ్బంది లేకుండా లోన్స్ ఇస్తోంది. ఇందుకోసం ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని ఎప్పటినుంచో అమలు చేస్తోంది. ఈ పథకం అర్హతలు ఏంటి? ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? ప్రభుత్వం నుంచి ఎంతవరకు లోన్ పొందవచ్చు? అనే విషయాలు చూద్దాం.

**రూ.20 లక్షలకు పెంపు....** ముద్రా అంటే మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ అని అర్థం. 2015లో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. అప్పటినుంచి వ్యాపారం ప్రారంభించాలనుకునేవారికి లోన్లు ఇస్తోంది. స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న వ్యాపారం మొదలుపెట్టాలనుకునేవారికి ఎలాంటి హామీ లేకుండా రుణాలు మంజూరు చేస్తోంది. గతంలో రూ.10 లక్షల వరకు లోన్ పొందే అవకాశం ఉండగా.. ఇప్పుడు ఆ లిమిట్‌ను రూ.20 లక్షల వరకు పెంచారు. 2014 బడ్జెట్‌లో నిర్ణయం ప్రకటించారు. ఈ పథకంలో ఎక్కువమంది మహిళలు లబ్ధి పొందుతున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

**ఎవరికి ఎంత..?** ఈ పథకంలో వ్యాపారానికి అవసరమయ్యే నిధులను బట్టి మూడు కేటగిరీలు ఉన్నాయి. శిశు అనే కేటగిరీ కింద కొత్తగా వ్యాపారం పెట్టాలనుకునేవారికి రూ.5 లక్షల వరకు లోన్ ఇస్తారు. ఇక కిషోర్ అనే కేటగిరీ కింద అప్పటికే ఉన్న వ్యాపారాన్ని డెవలప్ చేయాలనుకునేవారికి రూ.5 లక్షల వరకు రుణం అందిస్తారు. ఇక తరుణ్ అనే కేటగిరీ కింద రూ.10 లక్షల వరకు లోన్ పొందే అవకాశం ఉంది. ఇక తరుణ్ లోన్ తీర్చినవారికి రూ.20 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు.

**కావాల్సిన దాక్యుమెంట్స్...** ఆధార్, బిజినెస్ ప్రాజెక్ట్ రిపోర్ట్, బ్యాంక్ స్టేట్ మెంట్స్, ఫొటోలు అందించారు. వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. ఇంతకముందు ఏదైనా బ్యాంకులో లోన్ తీసుకుని ఎగ్గొట్టి ఉండకూడదు.

**దరఖాస్తు ఎలా..?...** www.udyamimitra.in వెబ్‌సైట్లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. లేదా ఏదైనా బ్యాంక్‌కు వెళ్లి ముద్ర లోన్ పథకం కూడా అప్లికేషన్ పెట్టుకుని దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు అన్ని బ్యాంకులు ముద్ర లోన్ మంజూరు చేస్తున్నాయి.

# పూర్తి నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వాలి

## గుజ్జల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

- అనేక ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.
- దేశంలోని ధనవంతులుగా చలామణి అవుతున్న వాళ్లకు ప్రభుత్వాలు కాపలాకాస్తున్నాయి
- పెద్దవాగు మరమ్మతులు చేపట్టాలి
- 100 ఏళ్లుగా పేదలకు అండగా నిలిచిన సిపిఐ

**డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:** పోలవరం ప్రాజెక్టు వలన సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు కాంటూరు తో సంబంధం లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పలగుంపు గ్రామంలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. 45 కంటూర్ పరిధిలోని 86 వేల నిర్వాసిత కుటుంబాలకు 32 వేల కోట్ల ప్యాకేజీ ఇవ్వకుండా ప్రభుత్వాలు దాటవేసి ధోరణి అవలంబిస్తున్నాయన్నారు. 32 వేల కోట్లు బహుళార్థక ప్రాజెక్టుకు ఖర్చు చేయటానికి లేవు కానీ లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. పూర్తిస్థాయి నిర్మాణం చేపడితేనే లక్షల ఎకరాలకు నీరు అదుతుందన్నారు . అలాంటి ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తున్నారని అలాగే కొనసాగితే ఏడు మండలాల నిర్వాసితులు, రాష్ట్ర ప్రజలతో ఉధృతమైన పోరాటాల కొనసాగిస్తామన్నారు. కట్ ఆఫ్ తేదీలతో సంబంధం లేకుండా తరలించే నాటికి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్యాకేజీ వర్తింప చేయాలన్నారు. నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రకటించిన నిర్వాసితులకు ఒరిగిందేమీ లేదన్నారు. తరతరాలుగా పోడు భూములకు సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలన్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ వెంటనే చేపట్టి రైతులకు అండగా నిలవాలన్నారు. అనంతరం



జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేల సంఖ్యలో ఖమ్మంకు తరలి రండి : సిపిఐ శత జయంతి వేడుకల్లో భాగంగా జాతీయస్థాయిలో ఖమ్మంలో ఈనెల 18 న నిర్వహించే మహాసభకు వేల సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించే మహాసభ ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ఉండాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి100 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఎన్నో ఉద్యమాలు అనేక పోరాటాలు చేసి లక్షల కుటుంబాలకు భూమి పంచిన చరిత్ర ఉందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాలకు సిపిఐ అండగా నిలబడిందన్నారు. బూర్జువ పార్టీల మాయాజాలంలో వెనుతిరగని పోరాటాలతో వందేళ్ళ చరిత్ర కలిగి ఉండటం కమ్యూనిస్టులు గర్వించదగ్గ విషయమన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని మహాసభ విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్, ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కుక్కునూరు, జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం మండల కార్యదర్శులు కొన్నే లక్ష్మయ్య , రమణరాజు, సోడియం దుర్గ, బేతిన కిషోర్, ఓకే చంద్రం, అశ్వరావుపేట మండల నాయకులు ముక్కంటి, రవి స్థానిక నాయకులు పిట్ట వీరయ్య, బంధం అర్జున్, మడివి కామయ్య కరటం సీతామహాలక్ష్మి, కరటం వెంకటేశ్వర్లు, సోడే ప్రసాద్, నాగేశ్వరరావు, మడకం ఇందిరా, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా గురువారెడ్డికి

## టీడీపీ నేతల ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 గాయత్రి వార్తలు :రిపోర్టర్: రంజిత్**

నూతనంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎంపికైన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డిని మంగళవారం తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. శ్రీకాళహస్తి



రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు శాలువాతో సత్కరించగా, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ పూలమాల వేసి అభినందనలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బషీర్, శ్రీకాళహస్తి ఏరియా కమిటీ సభ్యులు వినయ్, పార్టీ నాయకులు కిష్టమ నాయుడు, సన్నీ డియోల్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణ్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు రామకృష్ణ, యువ నేతలు సుజిత్, రాజేష్, బాలాజీ, సలీం, కంట సుబ్బు, రాకేష్ బాబు రెడ్డి, పార్టీ లీగల్ సెల్ న్యాయవాది జై సారధి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ

## కార్యాలయంకు స్థలం కేటాయించాలి

- అంజూరు చక్రధర్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయంకు స్థలం కేటాయించాలని, ఈ రోజు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం డి.ఏ.ఓ అధికారిని పి.సునీతని కలిసి జనసేన పార్టీ తరపున వినతి



పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ కార్యాలయం కు స్థలం కొరకు గతంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని, ఆయన కూడ సానుకూలంగా స్పందించారన్నారు. కానీ జనసేన పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు అవుతోందని జాతీయ ఎన్నికల కమిషన్ కూడ జనసేన పార్టీని గుర్తింపు పార్టీగా పరిగణించింది. పార్టీ పరమైన కార్యక్రమాలు నిర్వహించుటకు, జనసేన పార్టీ కార్యాలయం అవసరం ఉంది కనుక శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ కార్యాలయంకు ప్రభుత్వ స్థలం కేటాయించగలరని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పగడాల సుధాకర్, మధు, కిషోర్, యర్రంశెట్టి శ్రీనివాసులు, లోకనాథం రెడ్డి, సిసింద్రీ, లోకేష్, బాలు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ వేషాల్లో అలరించిన చిన్నారులు

## నారాయణ పాఠశాలలో విజయ్ దివాస్ ఘనంగా

- ప్రిన్సిపల్ ఈశ్వర్ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణ

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ పాఠశాలలో విజయ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్ మాట్లాడుతూ, భారతదేశం%–%పాకిస్తాన్ మధ్య 1971లో జరిగిన యుద్ధంలో భారత్ సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకునే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న విజయ్ దివాస్‌ను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. 1971 డిసెంబర్ 16న పాకిస్తాన్ సైన్యం భారత్ ముందు లొంగిపోవడంతో బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించిందని ఆయన వివరించారు. ఈ విజయం ద్వారా భారత సైన్యపు ధైర్యం, త్యాగం, వ్యూహాత్మక ప్రతిభ ప్రపంచానికి స్పష్టంగా తెలిసిందని పేర్కొన్నారు.

విజయ్ దివాస్ దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళి అర్పించే రోజుగా, భారత సైన్యం సాధించిన అత్యంత ఘన విజయాల్లో ఒకటిగా, దేశభక్తి మరియు జాతీయ





ఐక్యతను మరింత బలపరచే సందర్భంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదని ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు భారత ఆర్మీ సైనికుల వేషధారణలో, అలాగే డాక్టర్లు, నర్సులు సహా దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల వేషధారణలో అలరించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్, జెడ్‌సీఓ చూడమని,వైస్ ప్రిన్సిపాల్ శృతి, చందన తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించిందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసించారు.

# మొక్కు తీర్చుకున్న బొజ్జల బృందమ్మ

## మిర్యాల బాబా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



రేణిగుంట పట్టణంలోని బుగ్గ వీధిలో ఉన్న మిర్యాల బాబా దర్గా ను బొజ్జల బృందమ్మ దర్శించుకున్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు సాధిస్తే దర్గా దర్శనం చేసుకుంటానని మొక్కుకున్న బొజ్జల బృందమ్మ, ఆ మొక్కును తీర్చుకునే క్రమంలో ఈ దర్గా ను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేణిగుంట మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆయనకు ఇంకా ఉన్నతమైన బాధ్యతలు లభించాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు. అలాగే శ్రీకాళహస్తి ప్రజలు సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని ప్రార్థనలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనరు

# చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఏపీ

## టూరిజం డైరెక్టర్ సురేంద్ర కుమార్ రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడును మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ సురేంద్ర కుమార్ రెడ్డి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన రంగినేని చెంచయ్య నాయుడు వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, రైతుల సంక్షేమానికి ఆయన మరింత సేవలందించాలని సురేంద్ర కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. చైర్మన్ పదవిలో ఆయన విజయవంతమైన ప్రస్థానం కొనసాగాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామజిక సేవలో శ్రీకాళహస్తికి

## చెందిన శిరిషా ముందడుగు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ : మునిరత్నం**

ఎహారాష్ట్ర స్టేట్ ఔరంగాబాద్ జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. అవార్డులు వచ్చినవారిలో శ్రీకాళహస్తి చెందిన శిరీష కు ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ శ్రీకాళహస్తి పట్టణ కార్యాలయంలో ఆమె కు శాలువాతో సత్కరించి అభినందించారు. మానవ హక్కుల పోరాటంలో పేదవారికి



చేసిన సేవలను గుర్తించి ప్రపంచ మానవ హక్కుల మండలి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ అవార్డు వచ్చినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో మానవ హక్కుల సేవల్లో పేదవారి లేని సమాజంగా చేయాలన్నదే నా లక్ష్యమని శిరీష తెలిపారు.

# రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా

## బాల వీరాంజనేయ స్వామిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి విజయవాడలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి, అలాగే పలు సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి , సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలనే అంశంపై ప్రాధాన్యతగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ సమావేశం అనంతరం మంత్రి కీ శ్రీకాళహస్తి క్షేత్రానికి సంబంధించిన ప్రసాదాలు, దైవ ఆశీస్సులతో కూడిన చిత్రపటాన్ని ఎమ్మెల్యే అందజేశారు.



# వాయు లింగేశ్వరుడి సేవలో రష్యన్ భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16,గాయత్రి వార్తలు:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి రష్యా దేశానికి చెందిన 29 మంది భక్తులు మంగళవారం విచ్చేశారు. దేశ పర్యటనలో భాగంగా వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలు వారు సందర్శిస్తున్నారు. మంగళవారం శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేశారు. ఆలయంలో 500 రూపాయల రాహు కేతు పూజ చేయించుకున్నారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.



## జనసంద్రోహంగా జనవాణి ప్రజల అర్జీలకు తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలు

- జనసంద్రోహంగా జనం వాణి కార్యక్రమం.
- ఏజెన్సీ నలుమూలల నుంచి తరలివచ్చి అర్జీలు సమర్పించిన ప్రజలు.
- అర్జీలు సత్వర పరిష్కార దిశగా అధికారులకు ఆదేశం.
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బుట్టాయిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "జనవాణి" కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంత నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పెన్షన్లు, గృహ నిర్మాణం, రహదారులు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టైగర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్,గ్రీనరీ %డ% బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,జనసేన మండల అధ్యక్షుడు బుచ్చిరాజు,ఐటీడీఏ పీవో రాములు నాయక్,కూటమి నాయకులు మొగపర్తి సోంబాబు,ఐటీ కోఆర్డినేటర్ ఏవి,జీఎస్ఎన్ నాయుడు, సింగంశెట్టి మనోహర్, తీగల గోపాలకృష్ణ, గురజాల వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, గుమ్మడి రమేష్, కే.సూరిబాబు, చిరంజీవి, ఉందుర్తి రాజు, కట్టుపల్లి రాజా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కమిటీ సమావేశం...




కుక్కునూరు, డిసెంబర్ 16:- స్థానిక మండలం కేంద్రంగా కివ్వక కార్యాలయం లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు హైదరాబాద్ నుండి సంస్థ చైర్మన్, డాక్టర్ విజయమోహనరావు డీజీసీఈఓ చైర్మన్ హాజరు అయి ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు ను నియమిస్తూ వారికి అధికార పత్రములను అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అంటే మనిషి యొక్క ప్రాథమిక హక్కులు. ఇవి ప్రతి మనిషికి ఉండే హక్కులు అని 1 జీవించే హక్కు 2 స్వేచ్ఛగా ఉండే హక్కు 3. సమానత్వపు హక్కు 4. విచారణ హక్కు 5. వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు 6. మత ప్రతిపాదన హక్కు 7. సమాచార హక్కు 8. విద్యా హక్కు 9. ఆరోగ్య హక్కు 10. పని హక్కు ఇవి మనిషి యొక్క ప్రాథమిక హక్కులు అని,ఇవి ప్రతి ఒక్కరికి ఉండాలి అని తెలిపారు. ఇవి తప్పకుండ పాటిస్తూ గౌరవించాలని అలానే డ్రగ్స్ వాటి వల్ల కలిగే ఫలితాలు వంటి వాటి గురించి అవగాహన సదస్సులు పాఠశాలలో, కళాశాలలో పెడుతూ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమలు ద్వారా జీరో క్రైమ్ నేషన్ నిర్మించాడానికి అందరు కృషి చేయాలని కోరారు.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా 28 స్టేట్స్ లో 15 దేశాల్లో కార్యాక్రమములు జరుగుతున్నాయని డీజీసీఈఓ, చైర్మన్ వివరించారు.ఏలూరు హ్యూమన్ రైట్స్ సభ్యులుగా చీఫ్ అడ్వైసర్ గా మంత్రి గోపాలకృష్ణ, ప్రేసిడెంట్ గా కోలపూడి వసంత్ కుమార్, జనరల్ సెక్రెటరీ గా సుధాకర్ రావు, వైస్ ప్రసిడెంట్. బుడుగుల. తరుణ్, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ గా బుయ్యని.నాగేశ్వరావు నియమింపబడ్డారు.

## స్మశాన వాటికల్లో అధిక ఛార్జీలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి

డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:



శ్రీకాళహస్తి పట్టణంలోని స్మశాన వాటికల్లో మృతదేహాలను పూడ్చేందుకు అధిక ధరలు అడుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వాటిపై తక్షణమే నియంత్రణ తీసుకురావాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు.స్మశాన వాటికల్లో నిర్ణయించిన ధరలకు మించి వసూళ్లు జరుపుతూ దోపిడీ చేస్తున్నారని, దుఃఖంలో ఉన్న కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపాలిటీ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, అక్రమ వసూళ్లను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శివకుమార్, చిరంజీవి, కోట ప్రసాద్, శివ, కిరణ్, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసులు, కోటేశ్వరరావు, రాజ, ఉదయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ. 5.55 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:

పల్నాడు జిల్లా పోలీసుసూపరింటెండెంట్ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డి.ఎస్.పి. శ్రీ ఎం. హనుమంతురావు పర్యవేక్షణలో చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఒక అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను డి.ఎస్.పి. హనుమంతురావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 370/2025 కింద కేసు నమోదైన భైరా సుజాత ఇంటి దొంగతనంలో ఈ ముఠా నిందితులుగా ఉన్నారు. ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను చిలకలూరిపేటలోని గుర్రాల చావిడి, వేలూరు డొంకలో పాత బాలాజి సినిమా హాల్ దగ్గర డిసెంబర్ 15, 2025 మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నూర్ హసన్ (ఏ 1), నోసద్ (ఏ 2), మిన్నా యామిన్ (ఏ 3), అబ్దుల్ గఫ్ఫార్ (ఏ 4), మరియు సాహుల్ ఏ సాహుల్ జబ్బార్ (ఏ 5) ఉన్నారు. ఏ 5 అయిన సాహుల్ ఏ సాహుల్ జబ్బార్, ఏ 2 అల్లుడు. ఇతను చిలకలూరిపేట టౌన్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. పలాస కోర్టులో వాయిదాలు ఉండటం వల్ల ఏ1, ఏ 4 లు చిలకలూరిపేటకు వచ్చి, ఏ 5 వద్ద బస చేసి, ఏ 2, ఏ 3 లను రప్పించుకుని ఈ దొంగతనానికి పాల్పడ్డారు. నవంబర్ 28, 2025



అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో పిర్యాది ఇంటి తాళాలు పగులగొట్టి, బీరువా తాళాలు పగులగొట్టి సుమారు 21 సవర్ల బంగారు వస్తువులు, 10 వాచీలు, రెండు వెండి చైన్లు, మరియు రూ. 1,00,000/- నగదుతో సహా మొత్తం రూ. 5,55,000/- విలువైన సొత్తును దొంగిలించారు. ఈ దొంగల ముఠాపై హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలలో కేసులు నమోదై ఉన్నాయని డి.ఎస్.పి. తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల నుండి దొంగిలించబడిన వస్తువులు మరియు నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, స్క్రూడ్రైవర్, హ్యాండ్ గ్లాస్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ముఖ్యపాత్ర వహించిన చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్ , ఎస్సై హజరత్తయ్య, సిబ్బందివై. శ్రీనివాస్,ఎస్. వణు కుమార్,వి. హరీష్,కె. శ్రీరాములు,వి. నారాయణ రావు, జి. జాన్ బాబు, కె. శివ కృష్ణ,షేక్ జాన్ బాషా,మరియు ఇతర సిబ్బందిని డి.ఎస్.పి. అభినందించారు.

# చివరి భూముల వరకు నీరు అందేలా చూడాలి - విన్నవించిన ప్రజలు

డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:

18వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం అబ్బురాజుపాలెంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమరావతి వి మైనర్ కాలువ చివరి భూములకు సాగునీరు అందడంలేదని స్థానిక రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల అధికారులతో మాట్లాడి చివరి భూములకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి




సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండవీటి ప్రసాద్,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ భారీ చోరీ కేసు ఛేదించిన పోలీసులు.

డిసెంబర్ 16 గాయత్రి వార్తలు:

నర్సారావుపేట సబ్ డివిజన్ పరిధిలోని చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. గత నవంబర్ 28వ తేదీ రాత్రి, చిలకలూరిపేటకు చెందిన సుజాత అనే మహిళ ఇంట్లో సుమారు 21 తులాల బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠానే



ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ ముఠాపై దేశవ్యాప్తంగా 15కి పైగా చోరీ కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో కూడా వీళ్లపై కేసులు ఉన్నట్లు వెల్లడించారు. హిందీ మాట్లాడే వ్యక్తులుగా నటిస్తూ బట్టలు అమ్మే వ్యాపారుల మాదిరిగా గ్రామాల్లో తిరుగుతూ, ఇళ్లను గమనించి రాత్రి వేళల్లో చోరీలు చేయడం వీరి పని విధానమని పోలీసులు తెలిపారు.

సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు మరియు స్థానిక సమాచారంతో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 5 వేల నగదు స్వాధీనం చేసుకోగా, మిగిలిన బంగారు ఆభరణాల రికవరీ కోసం విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. త్వరలో మొత్తం బంగారాన్ని రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన చిలకలూరిపేట టౌన్ పోలీస్ సిబ్బందిని డీఎస్పీ ఎం. హనుమంతరావు అభినందించారు...

## పెండింగ్‌లో ఉన్న కానిస్టేబుల్ పోస్టుల భర్తీని పూర్తి చేసిన ప్రభుత్వం

- మొత్తం 6,014 మంది అభ్యర్థుల ఎంపిక
నేడు మంగళగిరిలో కొత్త కానిస్టేబుళ్లతో సీఎం చంద్రబాబు భేటీ



ఈ నెల 22 నుంచి అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం.మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. పోలీసు శాఖలో అడుగుపెడుతున్న వారికి స్వాగతం పలికి, అభినందనలు తెలిపేందుకు ముఖ్యమంత్రి స్వయంగా హాజరవుతున్నారు. ఎంపికైన వారికి ఈ నెల 22 నుంచి శిక్షణ ప్రారంభం కానుంది.

గత ప్రభుత్వం మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలను ఆలస్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అంశంపై దృష్టి సారించిందని అధికార వర్గాలు తెలిపాయి. రిక్రూట్‌మెంట్‌పై ఉన్న 31 రిట్ పిటిషన్లను న్యాయస్థానాల్లో పరిష్కరించి, కేవలం 60 రోజుల్లోనే పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించింది. అభ్యర్థులు ఇప్పటికే జిల్లాల్లో నియామక పత్రాలు అందుకున్నారు. ఈ నోటి

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS,
SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.